

# వైఎస్ఆర్-అన్నమయ్య

# వార్త



ఆదివారం 02 మార్చి 2025


## మేజర్ పంచాయతీని పరిశీలించిన డిపిఓ

ముద్దనూరు, మార్చి 01, ప్రభాతవార్త:



స్థానిక గ్రామ మేజర్ పంచాయతీని కడప జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి శనివారం నాడు మేజర్ పంచాయతీని కార్యాలయాన్ని ఆకాశికంగా సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ 2024 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్నులు కుళాయి పన్నులు ఈనెల 31 లోగా 100 శాతం వసూలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు పన్ను వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సాధించాలని సిబ్బందికి సూచించారు పట్టణంలోని పురవీధుల్లో తిరుగుతూ ప్రజలకు పెన్షన్ పంపిణీ విధానము తడి చెత్త పొడి చెత్త పైన అవగాహన చేస్తూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తగు సూచనలు చేశారు డీఎన్ పల్లె గ్రామ సమీపంలో ఉన్న చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాన్ని పరిశీలించి వర్మీకం తోటలో వానపాములను వదిలారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి వీరభద్రుడు రిసోర్స్ పర్సన్ పుల్లారెడ్డి,కార్యదర్శి లక్ష్మీ నరసింహులు,సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

# జన జాతర ...గంగమ్మ తల్లి జాతర..

తిన్నాల్ తిన్నాల్ అంటూ గంగమ్మ తిన్నాల వైపు తరలిన లక్షల మంది భక్తులు

దారులన్నీ గంగజాతర వైపే... లక్షలాది మంది భక్తులు...

గంగమ్మ తల్లి కరుణించి కాపాడవమ్మ అంటూ అమ్మవారిని దర్శించుకున్న

సంతానాన్ని ప్రసాధించవమ్మ అంటూ వరపడిన మహిళలు

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన చాందిని బండ్లు

భక్తుల దాహార్తిని తీర్చిన జర్నలిస్టులు,మానవతా

భక్తులను ఆకట్టుకున్న చెక్కభజన, కోలాటం

గంగమ్మ దేవత ఊరేగింపులో ఆకట్టుకున్న తెలంగాణ డబ్బుసౌండ్

ఆకర్షణగా నిలిచిన బాణాసంచా... జబ్బర్దస్, ఆర్కెస్ట్రాతో ఉర్రుతలూగిన యువత

భక్తుల కోలాహాలం నడుమున ఊరేగింపుగా జాతరకు చేరిన గంగమ్మ దేవత









లక్కిరెడ్డిపల్లి; మార్చ 1, ప్రభాతవార్త

ఏడాదికి ఒకసారి జరిగే గంగమ్మ తల్లి జాతరకు, లక్షలాదిమంది భక్తులు తరలి రావడంతో అశేష భక్త జన సందోహంతో జాతర ప్రాంగణం కిక్కిరిసింది. శనివారం ప్రారంభమైన జాతర కు దారులన్నీ జాతర వైపే కదిలాయి. దీంతో ఒక్కసారిగా జాతరో .. జాతర అన్నట్టుగానే అనిపించింది. ప్రత్యేక అలంకరణలో శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి భక్తులకు దర్శనమిచ్చారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతూ దర్శనమిచ్చిన అనంతపురం గంగమ్మను భక్తులు కరుణించి కాపాడు అమ్మ అంటూ కదిలారు.

### ఊరూరా బోణాలుతో మొక్కులు చెల్లింపు

కస్తూరిరాజుగారి పల్లె గ్రామం చాగల గుట్టపల్లె అమ్మవారు నీ అర్ధరాత్రి సమయంలో ఆరుబయట ఉంచారు. సాంప్రదాయ బద్ధంగా పళ్ళు కృష్ణారెడ్డి, రఘునాథరెడ్డి కుటుంబ సభ్యులు మొదటి బోనంగా అమ్మవారికి జంతుబలులను సమర్పించారు. జాగారంకు తరలిన భక్తులు అమ్మవారికి కొబ్బరికాయలు కొడుతూ బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించారు. పళ్ళు రఘునాథరెడ్డి మేనల్లుడు వాసు బోర్వెల్స్ నాని జాగారంలో ఆర్కెస్ట్రా ఏర్పాటు చేయడంతో జాగారంకు వచ్చిన భక్తులు సందడి చేశాలా ఉత్సాహంగా చిందులు వేశారు. భక్తులకు అదే గ్రామానికి చెందిన దాతలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తెల్లవారుజామున మూడు గంటలకు బయలుదేరిన అమ్మవారు అప్పలరాజు గారి పల్లె ,మర్లవాండ్ల పల్లె, మర్రిచెట్టు , చౌటుపల్లె గ్రామాల మీదుగా అత్యంత అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు సాగింది. ఈడిపల్లె గొడ్ల కళ్ళు సాంగ్యంతో అమ్మవారిని ఆలయంలోకి తీసుకెళ్ళుతూ సంతానం కోసం వరపడిన మహిళలు మీదుగా అమ్మవారిని ఆలయంలోకి చేర్చారు. వరపడిన మహిళలకు సిద్దుల పూజ అనంతరం సిద్దుల ప్రసాదమును అందజేసి భక్తులకు అమ్మవారి సర్వదర్శనాన్ని కల్పించారు. లక్షలాది మంది భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణంతో పాటు క్యూ లైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. లక్కిరెడ్డిపల్లె జర్నలిస్టులతో పాటు మానవతా స్వచ్ఛంద సంస్థ, రాముడు యువసేన ఆధ్వర్యంలోనూ నీళ్ల ప్యాకెట్లు మజ్జిగ ప్యాకెట్లు నీళ్ల బాటలో పంపిణీ చేసి ఒకింత భక్తుల దాహార్తిని తీర్చడంలో ప్రధాన పాత్ర పోషించారు. చాందిని, కుంకుమ బండ్లు భక్తులను ఆకర్షింప చేశాయి. జాతరలో ఏర్పాటుచేసిన చెక్కభజన, కోలాటం, ఆర్కెస్ట్రా, జబర్దస్త్, రేలారే రేలా వంటి సాంస్కృతిక కార్యక్రమాలు యువతను ఉర్రూతలూగించాయి. ఈ సంవత్సరం రూ. 300 దర్శనాన్ని ఏర్పాటు చేయడంతో విఐపి, వీఐపీల వారికి సులభతరంగా అమ్మవారి దర్శనం కలిగినట్లు అయింది. కానాల గంగిరెడ్డి జాతరలో వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో పలువురు గంగిరెడ్డిని అభినందించారు. అమ్మవారి అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో దాత గంగిరెడ్డి సహకారం మరువలేనిదని ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, మదన్మోహన్, పూజారి చెల్లు గంగరాజులు అభినందించారు. జాతరలో ఎన్నడు లేనంత విధంగా మిఠాయి అంగల్లు ,శీతల పానీయాలు దుకాణాలు తో పాటు చెరుకుల బండ్లు ఎక్కువగా కనిపించాయి. తెలంగాణ డప్పు వాయిద్యం తో అమ్మవారి ఊరేగింపులో ఆకర్షణగా నిలిచింది. బాణాసంచా ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో ఎన్నడూ లేని విధంగా సాగింది. డి.ఎస్.పి కృష్ణమోహన్ ,లక్కిరెడ్డిపల్లె సిఐ కొండారెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎస్సై రవీంద్రబాబులు ముందస్తుగా ఎక్కడికక్కడ ట్రాఫిక్కు అంతరాయం లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో ఇబ్బందులు తలెత్తకుండా చూశారు. ఎండలుగా తీవ్రత అధికంగా ఉండడంతో పాటు, వర్షాభావం ఏర్పడడంతో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు 25 ట్యాంకర్లున్న ఏర్పాటు చేసి భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. 32 సీసీ కెమెరాలు నిఘాలో జాతరను పోలీసులు పర్యవేక్షణ చేపడుతూ ఎక్కడికక్కడ ఇబ్బందులు తలెత్తకుండా ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో లక్షలాది మంది భక్తులు పాల్గొన్నారు.



## వసంతోత్సవంతో ముగిసిన
## మహా శివరాత్రి కళ్యాణ మహోత్సవములు



బ్రహ్మంగారిమఠం,మార్చి 1 ప్రభాతవార్త:

జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సన్నిధిలో శనివారం వసంతోత్సవంతో మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవాలు ముగిసినట్లు మఠం పిట్ పర్సన్ శంకర్ బాలాజీ పేర్కొన్నారు. ఈవసంతోత్సవాలకు పెద్ద ఎత్తున పురప్రజలు మహిళలు పోల్గోన్నారు. ఈ నెల 25 నుండి ప్రారంభమైన మహాశివరాత్రి కళ్యాణోత్సవ వేడుకలు ఐదు రోజులపాటు వైభవంగా నిర్వహించడంతో పాటు భక్తులకు ప్రత్యేక వసతులు కల్పించారు.దూర ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులకు అన్నదానం మంచి నీరు, మజ్జిగ, ప్రతి రోజు పలు ప్రత్యేక పూజలతో పాటు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మహా శివరాత్రి కల్యాణం మహోత్సవాలు మఠం మేనేజర్ ఈశ్వరయ్య పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్త కుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

## గ్రామాలను అభివృద్ధి వైపు కూటమి ప్రభుత్వం

### తెదేపార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి



సుండుపల్లె, మార్చ్01, ప్రభాతవార్త:

గ్రామాలు అభివృద్ధి లక్ష్యంగా చేసుకొని తెలుగుదేశం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శనివారం నాడు మండలం నందు పర్యటిస్తూ ఆరెమ్మ గుడి వీధి,జె ఆర్ నగర్ వీధి లకు సంబంధించి నూతన సి.సి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నారు. అదేవిధంగా రోడ్డు నాణ్యత విషయంలో రాజీ ప్రసక్తే లేదని ప్రమాణాలతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సుండుపల్లె మండలంలో అభివృద్ధి పరుగులుతెస్తున్నారు. జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గుర్తించి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కల్లే రెడ్డప్ప,మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు,మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు,టిడిపి సీనియర్ నాయకులు శివరాం నాయుడు, రాయవరం సర్పంచ్ షరీఫ్, పార్లమెంట్ అధికార ప్రతినిధి కిరణ్, జనసేన మహిళా నాయకురాలు రెడ్డి రాణి, సుండుపల్లె బిజెపి నాయకులు వెంకటరామరాజు,బిజెపి అధ్యక్షుడు రమణ గౌడ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నెలవంక తొంగి చూసింది...
# రంజాన్ మాసం ప్రారంభమైంది...

రాజంపేట అర్బన్, మార్చి1 ప్రభాతవార్త



నెలవంక తొంగి చూసింది. ముస్లిం సోదరులు ఎంతో పవిత్ర మాసంగా భావించే రంజాన్ మాసం నేటి నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు శనివారం సాయంత్రం అన్ని మసీదులలో అనౌన్స్మెంట్ కూడా చేశారు. ఆదివారం తెల్లవారుజాము నుంచి రంజాన్ మాసం ప్రారంభం అవుతుందని ప్రార్థనలకు రావాలని సూచించారు. కువైట్ ఇతర గల్ఫ్ దేశాల్లో శనివారం నుంచి రంజాన్ మాసం ప్రారంభమైంది. శుక్రవారం వారికి నెలవంక కనిపించడంతో ఒకరోజు ముందుగా అక్కడ ప్రారంభమైంది. మనకు ఒక రోజు ఆలస్యంగా రంజాన్ మాసం ప్రారంభమైంది. నెల రోజులు పాటు ముస్లిం సోదరులు అత్యంత కఠినంగా రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉంటారు.

# మహిళలు చైతన్యవంతులు కావాలి

తొండూరు, మార్చి 01, ప్రభాతవార్త :

మహిళలు అన్నివిధాలా చైతన్య వంతులు కావాలని ఐసీడీఎస్ సూపర్ వైజరు వై.వి.రమణమ్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తొండూరు గ్రామంలోని ఎలిమెంటరీ స్కూల్లో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, ఈవో ఆర్డీ సాయిప్రతాప్ రెడ్డి, ఎలిమెంటరీ స్కూల్ సిబ్బంది రాధ రాణి, సుభద్ర, సునీత, మహిళా పోలీసు గురు ప్రవీణ, మండలంలోని అందరు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# అమరవీరుల త్యాగాలు మరువలేనివి

పీలేరు మార్చి 1 ప్రభాతవార్త :



అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు

ఎస్సీ షెడ్యూల్ కులాల వర్గీకరణ లక్ష్యసాధనలో భాగంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎం ఆర్ పి ఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నేతృతంలో ఎన్నో అలుపెరుగని ఉద్యమాలు చేసి అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగ కొనియాడారు మంద కృష్ణ మాది పిలుపుమేరకు మాదిగ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకుని ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు ఎంఎస్పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డ్ నందు అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామకృష్ణ, అమరవీరుల చిత్ర పటాలకు పూలమాలు వేసి అమరవీరులకు జోహార్, అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేద్దాం అంటూ నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల లక్ష్యసాధనకై గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాలు, మిలిటెంట్ ఉద్యమాలు చేస్తున్నామని అన్నగారి మాట జవదాటకొండ ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా వర్గీకరణ లక్ష్యసాధన తమ దేంగా పనిచేస్తున్న క్రమంలో ఎంతోమంది అసువులు బాసారని వారి త్యాగాలను మనం స్మరించుకోవడం మన అందరి బాధ్యత మాదిగ జాతి యావత్తు వీరి త్యాగాలకు రుణపడి ఉంటుందని కొనియాడారు అతి తొందరలోనే షెడ్యూల్ కులాల వర్గీకరణ ఫలాలను మాదిగ జాతి అందుకోబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు పీలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గండికోట వెంకటేష్, కో ఇన్చార్జ్ అమరాల వెంకటరమణ, సీనియర్ నాయకులు ఈపూరి వెంకటరమణ, దండు రమణ, గంటపార నాగరాజ, జి ఎన్ రమణ, కప్పరం చంద్రయ్య,పీలేరు నియోజకవర్గ యువసేన నాయకులు రెడ్డి కుమార్, రాజేష్, నరసింహా, పీలేరు మండలం ఇంచార్జ్ చరణ్ కుమార్, వాల్మీకిపురం మండల అధ్యక్షులు ఘంతా బాలకృష్ణ, కేవీ పల్లి మండలం ఇంచార్జ్ రాము, ఎమ్మార్పిఎస్ ఎంఎస్సి నాయకులు భాస్కర, అన్నవరం, రాజశేఖర్, రాము, గంగాధర,అంజయ్య ,సహదేవ, రవి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 5న నీలగిరిచెట్లకు వేలంపాటలు

నిమ్మనపల్లె, మార్చి 1 ప్రభాతవార్త :

మండలం తవళం పంచాయితీలోని కోమిటివానిచెరువులోగల నీలగిరి చెట్లు వేలం పాటను నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ రెడ్డప్ప, కార్యదర్శి గౌతమి నేడొక ప్రకటనలో తెలిపారు. 5న బుధవారం తవళం గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించే వేలం పాటల్లో పాల్గొనేవారు రూ.2లక్షలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చునన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిఎల్పిఓ నాగరాజ, ఎంపిడిఓ పరమేశ్వర్రెడ్డి, ఈఓఆర్డి చలపతిరావు హాజరవుతున్నట్లు తెలిపారు.

## అమర్నాథ్ రెడ్డి ఎంఎల్ఏ పదవికి
# రాజీనామా చేయాలి

### టిడిపి నేతలు డిమాండ్

రాజంపేట అర్బన్, మార్చి1 ప్రభాతవార్త

ప్రభుత్వ భూములు ఆక్రమించి పక్కాగా దొరికిపోయిన రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని తెలుగుదేశం పార్టీ నేతలు డిమాండ్ చేశారు. తన ఇష్ట దైవం వెంకటేశ్వర స్వామినే మోసం చేశారని ఆరోపించారు. పార్టీ మండల కమిటీ గ్రామీణ అధ్యక్షుడు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ రాజులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆకేపాటి ఆకేపాడు భూములన్ని నీవేనా, వెంకటేశ్వర స్వామి భక్తుడువని చెప్పుకుంటూ ఆ స్వామిని కూడా మోసం చేసావా అని ప్రశ్నించారు. అకేపాటి అమర్నాథ్ రెడ్డి రాజంపేట మండలం ఆకేపాడు రెవెన్యూ గ్రామము నందు సర్వేనెంబర్ 56/1 పూర్తి విస్తీర్ణం 5 ఎకరాలు కాగా, ఆర్ఎస్ఆర్ లో చమర్తి కుటుంబీకుల పేర్లు ఉన్నాయని అన్నారు. ఆ భూములను ఆ వారసుల నుంచి రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా మోసగించి అమర్నాథ్ రెడ్డి తన పేరిట అక్రముగా ఆన్లైన్ చేసుకుని తిరుపతి తిరుమల దేవస్థానమునకు 1.50 ఎకరములు రిజిస్ట్రేషన్ చేయించారని పేర్కొన్నారు. అక్కడ టిటిడి కళ్యాణ మండపమునకు దేవస్థానం డబ్బులు కోట్ల రూపాయలను ఖర్చు చేసి నిర్మించదన్నారు. రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోడాక్యుమెంట్ నెంబర్ 2096/2021 ప్రకారం అమర్నాథ్ రెడ్డి తన భార్య జ్యోతమ్మ పేరిట ఆదే సర్వెనంబర్ 56/1 లో 5 ఎకరాముల భూమిని ఎలా తిరిగి రిజిస్ట్రేషన్ చేయించారని ప్రశ్నించారు. డాక్యుమెంట్ నెంబర్ 1771/2023 ప్రకారం ఇతరుల భూమిని అమర్నాథ్ రెడ్డి రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా 150 ఎకరాలు అక్రమ రిజిస్ట్రేషన్ కు బాద్యుడయ్యాడనీ ఆరోపించారు.ఆకేపాటి ప్రస్తుతం ప్రభుత్వ భూములు కబ్జా ఒక ఎత్తు అయితే ఇతరులకు చెందిన ఆర్ఎస్ఆర్ నందు నమోదు కాబడిన పట్టా భూములు అక్రమ ఆన్లైన్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసిన వైనం,అక్రమాల తీరును బహిర్గతం చేస్తున్నాయని అన్నారు.ఆకేపాడు రెవెన్యూ గ్రామం నందు 56/1 సర్వే నంబర్ పూర్తి విస్తీర్ణం 5 ఎకరములు అయితే టీటీడీకి 1.50 ఎకరాలు, ఆకేపాటి భార్య పేరుతో 5 ఎకరాలు ఎలా రిజిస్టర్ అయ్యాయో కలియుగ దైవం వెంకటేశ్వర స్వామికే తెలియాలని ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో చొప్పా గోపాల్ రెడ్డి, కలిసెట్టి అరుణాచలం, మైనారిటీ నాయకులు మస్తాన్ భాషా, సురేంద్ర నాయుడు, కేశవా పాల్గొన్నారు.



# అట్టహాసంగా మాధురి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

సుండుపల్లి, మార్చి01, ప్రభాతవార్త:

మండల పరిధిలో ఉన్నటువంటి మాధురి స్కూల్ 11 వ వార్షికోత్సవ వేడుకలు స్కూల్ ఆవరణలో విద్యార్థులు, తల్లి దండ్రులు మండల ప్రజల మధ్య అట్టహాసంగా ప్రారంభం అయింది. స్కూల్ విద్యార్థులు అనేక కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరిగింది.ముఖ్య అదితి గా వచ్చినటువంటి అన్నమయ్య జిల్ల ఎఎస్పి వెంకటాద్రి మాట్లాడుతు సుండుపల్లి ప్రజలు మంచి వాళ్ళు అని కొనియాడారు. 1992 వ సంవత్సరం లో ఇక్కడే ఎస్ ఐ గా మొట్టమొదటి సారిగా పనిచేసానని ఇక్కడ ప్రజలు నన్ను ఎంతో ప్రమాగా చూసుకొన్నారని తెలియజేసారు. మాధురి స్కూల్ మంచి ఆహ్లాదకరమైన వాతావరణం లో ఉందని ఇక్కడ చదివే పిల్లలు మంచి ఉన్నత శిఖరాలను అందుకోవాలని, విదేశాల్లో కూడ స్కూల్ పేరు మారుమ్రోగాలని తెలియజేసారు.ఎం ఇ ఒ వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతు మాధురి స్కూల్ కరస్పండెంట్ సుధాకర్ గత 11 సంవత్సరాలనుండి విద్యార్థులుకు మంచి విద్యాబుద్ధులు తో పాటు పేద పిల్లలకు ఫీజులో రాయతి మరియు తల్లి దండ్రులు లేని పిల్లలకు ఉచిత విద్యను ప్రతి సంవత్సరం ఇవ్వడం జరుగుతుంది అని వివరించాడు.జబర్దస్త్ టీమ్ అల్లరింపజేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్ల ఎఎస్పి వెంకటాద్రి, సుండుపల్లి ఎస్ఐ శ్రీనివాసులు, ఎంఇఒ రవీంద్ర నాయక్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రజలు పాల్గొన్నారు.







## ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో మెలగాలి



**బద్వేలు, మార్చి 1, ప్రభాతవార్త**

ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో మెలిగి ఉన్నతంగా ఆలోచించడం నేర్చుకోవాలని అప్పుడే జీవితంలో ఏదైనా సాధించగలరని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రిన్సిపల్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో 14 వ వార్షికోత్సవాన్ని స్కూలు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణ పాఠశాల ఏజీఎం నజీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, బద్వేల్ అర్బన్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ యాదవ్, గోపవరం తహసిల్దార్ త్రిభువన్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను వారు చదువులో టాప్ ర్యాంకులు రావడమే కాకుండా అనుక్షణం పిల్లలను పర్యవేక్షిస్తూ ఉండాలని విద్యార్థులందరూ ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## కానుకుల అందించిన బిజెపి నేతలు




**కడప కార్పొరేషన్ మార్చి 1 ప్రభాతవార్త:**

హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్ లు, సిక్కులు, పార్సీలు, జైనులు, బౌద్ధులు వంటి వారు భారతదేశంలో జీవిస్తున్నారని, మనంత భారతీయ పౌరులమని బిజెపి కడప జిల్లా అధ్యక్షుడు జంగిటి సుబ్బారెడ్డి అన్నారు. భారతీయులందరినీ భారతీయ జనతా పార్టీ సమానంగా చూస్తుందని తెలిపారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు కానుకలు ఇవ్వడం జరిగిందన్నారు. శనివారం కడప బిజెపి కార్యాలయంలో మైనారిటీ మోర్చా నాయకులు ఇలియాస్ షేక్, మైనారిటీ మోర్చా నాయకులు నూరుద్దీన్ ల ఆధ్వర్యంలో రంజాన్ కానుకలు ముస్లిం మహిళలకు అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మినారాయణ రెడ్డి, బీజేవైఎం జాతీయ నాయకులు బత్తల పవన్ కుమార్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్ర, బీజేవైఎం నేత ఓబులేసు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చలపతి, నాగిరెడ్డి, మండల అధ్యక్షులు కిరణ్, శాలివాహన్, షిండే భాస్కర్, మైనారిటీమోర్చా రాష్ట్ర నాయకురాలు షకీలా బేగం, అంజూమ్ పాల్గొన్నారు.

## లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలి



**కమలాపురం మార్చ్ 01 ప్రభాత వార్త**

వాహనాలు నడిపేప్రతి ఒక్కరు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని ఎస్ఐ. ప్రతాప్ రెడ్డి తెలిపారు శనివారం స్థానిక ఆర్ఎస్ రోడ్డు లో వాహనాల తనిఖీ చేపట్టారు. లైసెన్స్ తదితర రికార్డులను పరిశీలించారు లైసెన్సు లేని వారికి జరిమానా విధించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్, హెల్మెట్ కలిగి ఉండాలని ఆటోలలో పరిమితికి మించి ఉంటే ఏదైనా ప్రమాదం జరిగితే లైసెన్స్ లేనప్పుడు ఎలాంటి ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందవన్నారు.

## టౌన్‌బ్యాంకులో రూ.100కోట్ల డిపాజిట్లే లక్ష్యం


సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మెన్

**మదనపల్లె, మార్చి 1 ప్రభాతవార్త :**

మదనపల్లె కో-ఆపరేటివ్ టౌన్‌బ్యాంకులో రూ.100కోట్లు డిపాజిట్లు చేయించడమే లక్ష్యమని బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్ తెలిపారు. శనివారం బ్యాంకు ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కో-ఆపరేటీవ్ బ్యాంకు ఏర్పాటు చేసి నేటికి వందేళ్ళు పూర్తియిన సందర్భంగా బ్యాంకులో కూడా వందకోట్లు డిపాజిట్లు చేయించేందుకు కృషిచేస్తున్నామన్నారు. ప్రస్తుతం రూ.92కోట్లు దాకా బ్యాంకులో డిపాజిట్లు ఉన్నాయన్నారు. త్వరలో బ్యాంకు వందేళ్ళ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామన్నారు. జాతీయ బ్యాంకులకు అనుగుణంగా రుణాలకు వడ్డీరేట్లు అందించడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలు కోఆపరేటీవ్ టౌన్‌బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ భాస్కర్(మహర్షి), డైరెక్టర్లు నాదేళ్ళ శివ, రవికాంత్, సిఈఓ ప్రసాద్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో మెండుగా ఉద్యోగాలు

**మదనపల్లె, మార్చి 1 ప్రభాతవార్త :**

సాంకేతిక పరిజ్ఞానంతో మెండుగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు, హెచ్ఓడి డాక్టర్ కెవి.వరప్రసాద్‌లు తెలిపారు. శనివారం పుంగనూరు రోడ్డులోని వలసపల్లె వద్ద ఉన్న ఆదిత్య కాలేజ్ఆఫ్ ఇంజనీరింగ్‌లోని ఈసిఈ విభాగం, టెక్ ఈసిఈ, ట్రిబుల్ఈ విద్యార్థులకు సాంకేతిక ప్రసంగాన్ని నిర్వహించారు. బెంగుళూరులోని మెకోర్టా నుండి ఎం.పార్థసారధి అసోసియేట్ డైరెక్టర్ దినేష్‌రెడ్డిలు హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆటోమేషన్‌లో ఎలక్ట్రానిక్స్ పాత్రను వివరించారు. ఆటోమిషన్‌ను వాస్తవంగా మార్చడంలో ఎంబెడెడ్ పరికరాలు, ఎలక్ట్రికల్ పరికరాలు, ప్రాథమిక ప్రోగ్రామింగ్ పరిజ్ఞానం ఎలా కీలక పాత్ర పోషిస్తాయో వివరించారు. కోర్ ఇంజనీరింగ్ శాఖలకు ఉద్యోగ అవకాశాలపై తెలిపారు. వీరికి కళాశాల యాజమాన్యం, డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యాకల్టి, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఒకరు మృతి : మరోకరికి గాయాలు

**రామసముద్రం, మార్చి 1 ప్రభాతవార్త :**



విద్యుత్‌షాక్‌తో ఒకరు మృతి చెందిన విషాద ఘటన శనివారం రామసముద్రం మండలం కేసిపల్లిలో చోటుచేసుకొంది. వివరాల్లోకి వెలితే..రామసముద్రం మండలంలోని మానేవారిపల్లె పంచాయితీ కుప్పనపల్లెకు చెందిన గంగులప్ప(62) చింతచెట్టు ఎక్కి చింతకాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు 11కెవి విద్యుత్‌తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. అతను చెట్టుపై నుంచి కింద చింతకాయలు ఏరుతున్న ప్రమీలమ్మపై పడడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో గంగులప్ప మృతి చెందాడు.

## విశ్వంలో మహిళల ఆరోగ్యంపై సదస్సు


విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న దృశ్యం

**కురబలకోట, మార్చి 1 ప్రభాతవార్త :**

అంగళ్ళుకు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఫెమి9 ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థినిలు ఆరోగ్యంపై వారుప నెలనెల అనుసరించాల్సిన విధానాలు ఆరోగ్య జాగ్రత్తలపై మిష్టర్ అనంత్, జయశ్రీలు వివరించారు. ఇంజనీరింగ్ విద్యార్థినిలు అందరికి హ్యాపీ పీరియడ్స్ హెల్తీఇటూరస్ అనే అంశంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. ఉమెన్ ఎంపవర్‌మెంటు సెల్ కోఆర్డినేటర్ క్రిష్ణవేణి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అంగళ్ళులో దొంగల స్వైరవిహారం

### షాపింగ్ కాంప్లెక్స్‌లో వరుస చోరీలు

**కురబలకోట, మార్చి 1 ప్రభాతవార్త :**

కురబలకోట మండలం అంగళ్ళులో శుక్రవారం అర్ధరాత్రి దొంగలు స్వైర విహారం చేసి ఆరు షాపింగ్‌కాంప్లెక్స్ రూముల్లో చోరీలకు పాల్పడ్డారు. పైకప్పుల రేకులను కత్తరించి చోరీలకు పాల్పడినట్లు బాధితులు తెలిపారు. అంగళ్ళులోని కడప మెయిన్‌రోడ్డులోని హర్షమోటారు వర్క్‌షాపులో దుండగలు పైకప్పు రేకులు తొలగించి దుకాణంలోకి ప్రవేశించారు. దుకాణంలోని రూ.1.30లక్షలు విలువల గల కాపర్‌వైర్లు, బుష్‌లు చోరికి గురైనట్లు బాధితుడు చింపిరి రెడ్డిశేఖర్‌రెడ్డి తెలిపారు. వినాయక ట్రేడర్స్‌లో టివి, ట్యాబ్, రూ.12వేలు నగదు చోరికి బాధితుడు సాయితేజ తెలిపారు. ముభారక్ వడ్రంగిషాపులో రూ.25 వేలు విలువ చేసే పనిముట్లు చోరికి గురైనట్లు తెలిపారు. జికె ట్రేడర్స్‌లో రూ.5వేలు నగదు చోరీకి గురైనట్లు తెలిపారు. ఎస్ఎల్‌వి, శ్రీనివాస ట్రేడర్స్‌లో మల్చింగ్ పేపర్లు, నగదు రూ.10వేలు చోరీ అయినట్లు తెలిపారు. వేలిముద్రల నిపుణులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. ముదివేడు పోలీసులు సంఘటనాస్థలాన్ని పరిశీలించి బాధితులను విచారిస్తున్నారు.

## పేకాట రాయుళ్ళు నలుగురు అరెస్టు

**నిమ్మనపల్లె, మార్చి 1 ప్రభాతవార్త :**

నిమ్మనపల్లె మండలం తవళం పంచాయితీ కుమ్మరపల్లె గ్రామ సమీపాన ఓ చింతచెట్టు కింద శనివారం పేకాట ఆడుతున్న మల్లికార్జున, విజయకుమార్, వెంకటేష్, శివ అనే వారిని అదుపులోకి తీసుకొన్నట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. వీరితో పాటు రూ.3830లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## శ్రీ వారికి విశేష పూజలు



**బద్వేలు అర్బన్ ,మార్చి 1, ప్రభాతవార్త :**

పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన,పూజ కార్యక్రమాలతో పాటుస్వామికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, పలు రకాల విశేష పూజలు నిర్వహించారు.శనివారం నాటి పూజలలో ప్రత్యేక ఉభయదాతలుగా ముచ్చర్ల సుధాకర్‌రావు, సతీమణి సుజాత, మాలేపాటి సునీల్‌కుమర్ సతీమణి నవలత, సల్లగొలుసుల రమణమ్మ, చంద్రమోహన్ సతీమణి సుభాషిణి, గోపాళక్రిష్ణ సతీమణి రాజేశ్వరి, వల్లంకొండు శివకుమార్‌సతీమణి పుష్పలత, మెంటా వెంకట నాగేశ్వరరావు సతీమణి నారాయణమ్మ కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కోరిన కోర్కెలు తీర్చే వెంకటేశ్వర స్వామి వారిని పలువురు భక్తులు, భక్తి, శ్రద్దలతో స్వామివారినిదర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయనిర్వాహకులు వి.వి. రమణ పలువురు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రమణ,పలువురు భక్తులు పాల్గొన్నారు.

## మహిళా చట్టాలపై అవగాహన



**బద్వేలు అర్బన్ ,మార్చి 1, ప్రభాతవార్త :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ముందస్తుగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం రూరల్ సీఐ నాగభూషన్ ఆధ్వర్యంలో అట్లూరు, గోపవరం , బి.కోడూరు, పోలీసుస్టేషన్ల పరిధిలో విద్యార్థిని, విద్యార్థులకు పోలీసుస్టేషన్‌ఆవరణలో ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు మహిళాచట్టాలు, బాల్య వివాహ ల గురించి డయల్ 112 వంటి వాటిపై సీఐ అవగాహన కల్పించారు అనంతరం సీఐ నాగభూషన్ మాట్లాడుతూ మహిళల రక్షణ కొరకు ఎన్నో చట్టాలు ఉన్నాయని వాటిని ప్రతి మహిళా తెలుసుకుని ముందుకు సాగాలని, అలాగేమీ కోసం సచివాలయం విభాగంలో మహిళా పోలీసులు ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగినట్లయితే వాటిని మాకు తెలపాలని , తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, తద్వారా మీరు ఓ బాలికకు అండగా నిలబడిన వారవుతారన్నారు. స్త్రీ లేక సృష్టి లేదని అలాంటి స్త్రీలకు సమాజంలో సమున్నత స్థానం సాధించేలా చట్టాలు రూపొందించడం జరిగిందన్నారు.

## విద్యార్థినిలకు పోలీసు చట్టాలపై అవగాహన

**బద్వేలు ,మార్చి 1, ప్రభాతవార్త :**

ఈ నెల 8వ తేది అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ముందస్తుగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం అర్బన్ సీఐ రాజగోపాల్, ఎస్ఐలు సత్యనారాయణ, రవికుమార్‌ల ఆధ్వర్యంలో స్థానిక అర్బన్ పోలీసుస్టేషన్ ఆవరణలో ప్రభుత్వపాఠశాల విద్యార్థినిలకు పోలీసు చట్టాలపై అవగాహన కల్పించారు. సమాజంలో చాలా మంది చట్టాల గురించి తెలియక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మహిళల కోంస ప్రత్యేక చట్టాలు రూపొందించబడ్డావిషయాన్ని గుర్తెరగాలని, వీటిని నిరక్షరాస్యులైన మహిళలకు తెలియజెప్పాలన్నారు. అలాగేవారికి ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు మహిళాచట్టాలు, బాల్య వివాహలు,డయల్ 112 వంటి వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం సీఐ నాగభూషన్ మాట్లాడుతూమహిళల రక్షణ కొరకు ఎన్నో చట్టాలు ఉన్నాయని వాటిని ప్రతి మహిళా తెలుసుకుని ముందుకు సాగాలన్నారు. కావున విద్యార్థినిలందరూ పోలీసుచట్టాలను తెలుసుకుని అవసరమైన సమయంలో చట్టాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# స్ఫూర్తిదాయక ఉపాధ్యాయుడు మల్లారెడ్డి





**ఖాజీపేట, మార్చి 01, ప్రభాతవార్త:**

విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు బత్తెన మల్లారెడ్డి జీవితం గురించి ఆంధ్రప్రదేష్ అధికార బాషా సంఘం పూర్వ సభ్యులు డా.తవ్వా వెంకటయ్య రచించిన అక్షర సాగరం పుస్తక ఆవిష్కరణ సభ ఖాజీపేటలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న డా.వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య జి.విశ్వనాధ కుమార్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవి విరమణ అనంతరం కూడ పాఠశాల స్థాపించి వేలాది మంది విద్యార్థులకు విద్యాబోధన చేసిన స్ఫూర్తిదాయకమైన ఉపాధ్యాయుడు మల్లారెడ్డి అని కొనిఆడారు. అలాగే ఆయన చదువుకుని, ఉపాధ్యాయుడిగా పనిచేసిన పాఠశాలకు ఓ గ్రంథాలయాన్ని, కళాక్షేత్రాన్ని నిర్మించడం గొప్ప విశయం అన్నారు. ఈ పుస్తకాన్ని ఆవిష్కరించిన యోగివేమన విశ్వవిద్యాలయం పూర్వ ఉప కులపతి ఆచార్య కె.కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది వారి భవితకు బంగారు బాటలు వేసిన ఆదర్శ ఉపాధ్యాయుడు మల్లారెడ్డి పైన యోగివేమన విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి ఆంధ్రప్రదేష్ అధికార బాష సంఘం పూర్వ సభ్యులు డా.తవ్వా వెంకటయ్య పుస్తకాన్ని వెలువడించడం విశేశం అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన యోగివేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ తాను మల్లారెడ్డి శిశ్యుడినని తనతో పాటు ఎంతోమంది జీవితాలు స్థిరపడటానికి కావలసిన బంగారు బాటను వేసిన మల్లారెడ్డి గారు ఈ తరం గుర్తుంచుకోదగిన ఉపాధ్యాయుడని, ఆయనను ఆదర్శంగా తీసుకొని నేడు ఎంతోమంది ఆయన మార్గంలో నడుస్తున్నారని చెప్పారు. పుస్తక పరిచయం చేసిన సాహిత్య విమర్శకుడు డాక్టర్ జీవి సాయి ప్రసాద్ మాట్లాడుతూ పుస్తక ప్రారంభం నుంచి చివరి వరకు అనేక విశేషాలలో మల్లారెడ్డి జీవితాన్ని ప్రతిబింబింబించిందన్నారు. విద్యార్థులను ఆయన ఎంతగా ప్రభావితం చేశాడో చెప్పడానికి అలాగే ఈ తరం మల్లారెడ్డి నుంచి నేర్చుకోవాల్సిన అనేక స్ఫూర్తిదాయకమైన ఆదర్శవంతమైన సంఘటనలను పుస్తకంలో ఉన్నాయన్నారు. విశిష్ట అతిధిగా హాజరైన భారత భారతి పుత్తా పుల్లారెడ్డి ప్రసంగిస్తూ తన వియ్యంకుడు, ఖాజీపేటలో విద్యా కుసుమాలు వెల్లివిరియడానికి కారకుడైన మల్లారెడ్డి జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రముఖ డాక్టర్ పుత్తా బాలిరెడ్డి ప్రసంగిస్తూ మల్లారెడ్డి ఖాజీపేట మండలంలో ఎంతోమంది విద్యార్థుల జీవితాలు తీర్చిదిద్దిన మహోన్నత ఉపాధ్యాయుడు అన్నారు.

### విద్యాసేవకు పురస్కారాలు

మల్లారెడ్డి గారి పుస్తకావిష్కరణ సంధర్భంగా ఖాజీపేట మండల పరిధిలో పనిచేస్తున్న ప్రభుత్వ, ప్రైవేటు ప్రిన్సిపాల్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు వై.వెంకటేశ్వర్లు, పి.శివశంకర్, శ్రీమతి సుజాతమ్మ, ఎన్.సంజీవరెడ్డి, సాయిరాం రెడ్డి, డా.తవ్వా సుధాకర్ రెడ్డి, ఎస్.రాజేశ్వరి, శ్రీనివాసులు, ఎంఎస్ మహబూబ్ బాష, జె.సునీత, పి.లక్ష్మిదేవి, విజయభాస్కర్ రెడ్డిలకు మల్లారెడ్డి విద్యాసేవా పురస్కారాలను అందించారు. పూర్వ విద్యార్థులు డా.మూలే రామమునిరెడ్డి, గడి పుల్లమరాజు, వీరంరెడ్డి నరసింహారెడ్డి, డా. పద్మనాభ రెడినడ, డా.సుధాకర్ రెడ్డి, గానుగపెంట హనుమంతరావు తమ గురువు పట్ల తమ అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బంధువులు, శిష్యులు, విద్యావేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చట్టాలపై మహిళలకు అవగాహణ



**దువ్వూరు, మార్చి 01, ప్రభాతవార్త:**

రాజ్యాంగం రూపొందించిన చట్టాలపై మహిళలకు అవగాహణ కల్పించేందుకు గాను దువ్వూరు పోలీస్‌స్టేషన్ ఓపన్ హౌస్ నిర్వహించినట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. మహిళా దినోత్సవం సంధర్భంగా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ సంధర్భంగా ఆయన మహిళలతో మాట్లాడుతూ మహిళల హక్కులు, చట్టాల గురించి తెలియజేశారు. సమాజంలో మహిళల పాత్ర కీలకం అని వారందరూ చదువుకొంటే మంచి అభివృద్ధిని సాధించవచ్చు అన్నారు. తమ పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థాణాల్లో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దవ్వూరులోని వివిధ పాఠశాలల విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**పోరుమామిళ్ల రూరల్, మార్చి 1ప్రభాతవార్త:**

ప్రస్తుత పరిస్థితులలో సైబర్ నేరగాళ్ళుపెరిగిపోతున్నారని,అపరిచిత ఫోన్ల సంభాషణలు, పోలీసు లు,కోర్టులు,సిబిఐ అంటూ మోసం చేస్తూ అమాయక ప్రజలను నిలు వున ముంచుతున్నారని వారి పట్ల అందరూ జాగ్రత్తగా ఉండాలని రంగసముద్రం స్టేట్ బ్యాంక్ మేనే జర్ నాగిశెట్టి నరేంద్ర పేర్కొన్నారు. కడపజిల్లా పోరుమామిళ్ల స్టేట్ బ్యాంక్ లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రంగసముద్రం శాఖ మేనేజర్ నరేంద్ర ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిం చారు.తెలుగుదేశం పార్టీ నాయ కులు చిన్న వెంకట సుబ్బయ్య సమక్షంలో కళాజాత కార్యక్రమాన్ని నిర్వ హించారు. ప్రొద్దుటూరుకు చెందిన బాబు కల్చరల్ ఈవెంట్స్ వారు వైఎం బాబు, వై. ఆంజనేయులు ఈ కళాజాతలో మ్యాజిక్ షో, వీధి నాటిక ప్రదర్శించారు. అద్భుత ప్రదర్శన ఇచ్చిన బాబు కల్చరల్ ఈవెంట్స్ వారిని మేనేజర్ నరేంద్ర ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోపోరుమామిళ్ల,రంగసముద్రం గ్రామస్తులు, స్టేట్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ అమరవీరులకు ఘన నివాళి.



**తంబళ్లపల్లె మార్చి1 ప్రభాతవార్త ః**

దశాబ్దాలుగా అన్ని రంగాలలో అణగతొక్క పడిన మాదిగ జాతి లో చైతన్యం తెచ్చి తమ హక్కుల సాధనకు ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ చేపట్టిన ఉద్యమంలో భాగంగా అమరులైన మాదిగ సోదరులకు శనివారం తంబళ్లపల్లెలో ఎమ్మార్పీఎస్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ అమరవీరుల చిత్రపటాలకు పూజలు నిర్వహించి వారు భౌతికంగా లేకపోయినా వారి ఉద్యమం చేసిన కృషి ఫలితమే నేడు సంక్రమిస్తున్న ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు వారికే అంకితమని ఎమ్మార్పీఎస్ తంబళ్లపల్లె ఇంచార్జ్ వేటా మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటప్పలు కొనియాడారు. ఈ సందర్బంగా ఎంఆర్పిఎస్ అమరవీరులకు జోహార్లు, అమరవీరులు అమర్ రహే, మందకృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలి, నరేంద్ర మాదిగ నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ నాయకులు గోపిదిన్నె మల్లికార్జున, బొజ్జప్ప, మారప్ప, టిడిపి నాయకుడు వీరాంజనేయులు, రెడ్డప్ప, చిన్నా, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెవి రావు చేస్తున్నవన్నీ అన్ని అసత్య ఆరోపణలు

**ఎడ్యుకేషన్ : మార్చి 1 ప్రభాతవార్త**



కడప జిల్లా సైనిక ఎక్స్ సర్వీస్ మెన్ పెన్షనర్స్ అసోసియేషన్ పై సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు కె.వి రావు చేస్తున్న అసత్య ఆరోపణలను పెన్షనర్స్ అసోసియేషన్‌అధ్యక్షులు ఫిలిప్ ఒక ప్రకటనలో ఖండించారు. పెన్షనర్స్‌కు కేటాయించిన స్థలాన్ని కె.వి. రావు ఆక్రమణలో నుంచి విడిపించుకుని విశ్రాంతి ఉద్యోగులకు భవనం నిర్మించామని వారు తెలిపారు .ఆ భవనంపై కె.వి. రావు అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కె.వి. రావు చేస్తున్న అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలియజేశారు. సైనికులకు కె.విరావు చేసింది ఏమీ లేదని గొప్పలు చెప్పుకోవడం తప్ప అని ఆయన విమర్శించారు. ప్రభుత్వము కె.వి. రావును సైనిక సంక్షేమం బోర్డులో ఎలా నియామకం చేసిందో అర్థం కాలేదన్నారు. మిలటరీలో ఆయన పని చేసింది కేవలం ఐదేళ్ల మాత్రమేనని వారు ఆరోపించారు. ఇప్పటికైనా కె. వి రావు పెన్షనర్ల అసోసియేషన్ బిల్డింగ్ పై ఆ వాక్కులు, చవాక్కులు, విమర్శలు మానుకోవాలని వారు సూచించారు. కె.వి రావు చేస్తున్న విమర్శలపై శనివారం జిల్లా సైనిక సంక్షేమ బోర్డు అధికారికి పెన్షనర్స్ ఫిర్యాదు చేశారు.

## బేటి బచావో బేటి పడావో కార్యక్రమం


అప్పుడే పుట్టిన ఆడ బిడ్డకు వేడుక చేస్తున్న సిడిపిఓ, సిబ్బంది.

**చిట్వేలి, మార్చి1, ప్రభాతవార్త:**

ఆడపిల్లల సంరక్షణతో పాటు, వారి ఉన్నతికి చదువు అత్యంత కీలకమని చిట్వేలి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ నిర్మలా జ్యోతి అన్నారు. శనివారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని చిట్వేలి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. సిడిపిఓ మాట్లాడుతూ "సమాజంలో గౌరవం చదువుతోనే" సాధ్యమన్నారు. ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం, ఆడబిడ్డలే జగతికి మూలం అన్న నినాదంతో ఉన్నత పాఠశాల విద్యార్థిని లతో కలసి ప్రధాన వీధులలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు.శింగనమాల వీధిలో అప్పుడే పుట్టిన ఆడ శిశువుకు డ్రస్సు, మిఠాయిలతో వేడుక చేశారు. ఆడబిడ్డల పేరుతో మొక్కలు నాటారు. వారి ఎదుగుదలకు ప్రత్యేక శ్రద్ధ,ప్రేమ, చేయూతను ప్రతి ఒక్కరూ అందించాలని పిలుపునిచ్చారు. తదుపరి మహిళలకి ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు వసుందరమ్మ,సురేఖా రాణీ, అంగన్వాడీ వర్కర్స్ సుజాత,సుధామని, ఉన్నతపాఠశాల బాలికలు పాల్గొన్నారు.

## ప్రతి వార్డుకు తాగు నీరు అందించడమే లక్ష్యం



**పులివెందుల రూరల్, మార్చి 01, ప్రభాతవార్త :**

పులివెందుల మున్సిపాలిటీలోని ప్రతి వార్డుకు తాగునీరు అందించడమే మా ముందున్న లక్ష్యమని తుంగభద్ర ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి అన్నారు. శనివారం పులివెందుల మున్సిపాలిటీ టీడీపీ నాయకులు నల్లగారి భాస్కర్ రెడ్డి, టీడీపి మైనార్టీ అధికార ప్రతినిధి మహబూబ్ బాష, అధికారులతో కలసి నక్కలపల్లె సమ్మర్ స్టోరేజ్ వద్ద పైపులైన్ మరమ్మతు పనులను ఛైర్మన్ జోగిరెడ్డి పరిశీలించారు. జేసీబీలను ఏర్పాటు చేసి దగ్గరుండి లీకేజ్ పనులు, పైపులైన్ పనులను పూర్తి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీలో తాగునీటి ఎద్దడి లేకుండా శాశ్వత పరిష్కారం చేస్తామని తెలిపారు. ఆదివారం నుంచి యథావిధిగా పులివెందుల మున్సిపాలిటీ వార్డులలో నీరు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనరు రాముడు పాల్గొన్నారు.







# వ్యవసాయం, గ్రామీణ శ్రేయస్సుకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



**రాయచోటి మార్చి 1 ప్రభాతవార్త**

వ్యవసాయం మరియు గ్రామీణ శ్రేయస్సుకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జి ఆంజనేయులు తలిపారు. శనివారం పట్టణంలోని ఎన్జీవో హాలులో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పోస్ట్ బడ్జెట్ వెబినార్ వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలైన కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా వ్యవసాయ రుణ సదుపాయ కల్పన, నాలుగు శాతం సవరించిన వడ్డీ రాయితీ పథకం ద్వారా వ్యవసాయ రుణాలను రైతులకు అందుబాటులోకి తేవడం, రూ. రెండు లక్షల బంధన్ రహిత రుణం, వ్యవసాయం ఉద్యానవనం పశుసంవర్ధకం మత్స్య పరిశ్రమల కోసం రుణ పరిమితిని రూ.3 లక్షల నుంచి 5 లక్షలకు పెంపు, వ్యవసాయ స్వల్పకాలిక రుణం 202930 నాటికి రూ.20 లక్షల కోట్లకు చేరుకోవాలని లక్ష్యం తదితరాలపై గౌరవ ప్రధానమంత్రి వర్చువల్‌గా కార్యక్రమంలో వివరించడం జరిగింది. అలాగే నాబార్డ్, కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సందేశాలను రైతులకు వివరించారు. ఈ వర్చువల్ సమావేశాన్ని తెలుగులో ఎల్డీఎం రైతులకు వివరించారు. అనంతరం జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రైతులు తక్కువ వడ్డీతో రుణాలు పొందే అవకాశం కలిగి, వ్యవసాయ అనుబంధ రంగాలలో పెట్టుబడులు పెంచుకోవడానికి సహాయపడతాయన్నారు. అంతేకాక ఎటువంటి హామీ లేకుండా రూ రెండు లక్షల వరకు పంట రుణాలు పొందడం, రాయితీ కలిగిన పంట రుణాల పరిమితిని మూడు లక్షల నుంచి 5 లక్షల రూపాయల వరకు పెంచడం జరిగిందన్నారు. పంట రుణాలు కాకుండా పాడి పరిశ్రమ, కోళ్ల పరిశ్రమ, చేపల పెంపకం లకు కిసాన్ క్రెడిట్ కార్డు ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు చీఫ్ మేనేజర్ కే సతీష్ బాబు, అసిస్టెంట్ ఎల్డిఎం వన్నూరు భాష, నాబార్డు, ఆర్బిఐ ప్రతినిధులు, రైతులు, ఎన్జీవో సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ హామీల కోసం సూపర్ బడ్జెట్

**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**



మాట్లాడుతున్న పోతు గుంట

బిజెపి కార్యాలయంలో శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల నెరవేర్చడం కోసం సూపర్ బడ్జెట్‌ను కూటమి ప్రభుత్వము ప్రవేశపెట్టిందన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగా నేడు బడ్జెట్‌లో సూపర్‌సిక్స్ హామీలు అమలు కోసం పూర్తిస్థాయి కేటాయింపులు చేసిందన్నారు. బీసీల సంక్షేమానికి, విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు, పాఠశాల విద్యకు, పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధికి, మధ్యాహ్నం బడి భోజనంకు, జల్‌జీవన్ మిషన్ కు బడ్జెట్లో కూటమి ప్రభుత్వము పెద్దపీట వేసింది అన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని, కనుక ఇంకా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలుకు ఇది నాంది గా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి పట్టణ అధ్యక్షులు వి.వి రమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాసులు, పట్టణ ఉపాధ్యక్షులు జికే నాగరాజు, రమణారెడ్డి, ఓబీసీ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి చిన్నయ్య, బిజెపి నాయకులు సుబ్రమణ్యం ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం సమపాళ్ళుగా నిలిచే బడ్జెట్



**ప్రొద్దుటూరు మార్చి 01, ప్రభాతవార్త**

అభివృద్ధి సంక్షేమం సమపాళ్లుగా నిలిచే బడ్జెట్ అని అలాంటి బడ్జెట్ను రూపొందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శనివారం స్థానిక నెహ్రూ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ. 3.22 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ప్రత్యేక రాష్ట్రమైన తర్వాత ఇంత భారీ బడ్జెట్ తో రూపొందించడం మొదటిసారి అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పీల్చి పిప్పిచేస్తే ముఖ్యమంత్రి తను అనుభవంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నాడన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని ఎలా పెంచాలో ఆలోచిస్తూ కేంద్ర సహాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు తీస్తున్నాడన్నారు. 2025 26 సంవత్సర బడ్జెట్ అన్నిరకాల అన్ని వర్గాల వారికి మేలు చేకూర్చే బడ్జెట్ నిలుస్తుందన్నారు. ఇది రాష్ట్రన్ని ఆర్థికంగా నిలబెట్టే బడ్జెట్ అన్నారు. బడ్జెట్లో వ్యవసాయ రంగానికి ముఖ్యమంత్రి పెద్దపీట వేశారన్నారు. కుటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రం ఆదాయం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వానికి ప్రజల సహకారం కుడా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి నాగముని రెడ్డి టిడిపి నాయకులు పగిడాల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫేర్వెల్ డే ఉత్సవాలు



**ప్రొద్దుటూరు అర్బన్, మార్చ్ 1ప్రభాతవార్త :**

స్థానిక రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్‌లో శనివారం ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ తరుణేంద్ర శేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా ఇష్టంతో శ్రమించినప్పుడు అది ఎంత కష్టమైన పనైనా ఒక సంతోషకరమైన మూమెంట్ అందించి మనందరికీ ఉజ్వలమైన భవిష్యత్తు అందిస్తుందని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల విద్య అయిపోయిన తర్వాత మీరందరూ ఉన్నత విద్యను అభ్యసించి తిరిగి కళాశాలకు ఒక గెస్ట్ గా రావడానికి కృషి చేయవలసిన బాధ్యత మీ పైన ఉందని తెలియజేశారు. గురుదేవ్ రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రేమ, సంకల్పము, నిరంతర శ్రమ ద్వారా అత్యున్నత స్థానం చేరుకోవడానికి రానున్న తరాలకు మీరు మార్గదర్శిగా కావాలని అందుకు పట్టు వదలకుండా కృషి చేయాలని కొనియాడారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అంకాల కొండయ్య మాట్లాడుతూ గురువులు రెండు రకాలుగా ఉంటారని వారిలో గురువులు, సద్గురువులని గురువులు విద్యార్థులకు అనంతరం కళాశాల విద్యార్థిని విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ , ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి, డైరెక్టర్ సుబ్బరాయుడు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి తీర్థం తీసుకున్న నియోజకవర్గ నేతలు

**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**

రైల్వేకోడూరు నియోజకవర్గం చిట్వేల్ మండలం తిమ్మయగారిపల్లి గ్రామంకు చెందిన పారిశ్రామికవేత్త రాటకొండ చంద్ర శేఖర్, కోడూరు మండల వైసీపీ రాయలసీమ మహిళా నాయకురాలు కుప్పాల జ్యోతిలు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, రైల్వేకోడూరు అసెంబ్లీ కన్వీనర్ గడ్డం చంగల్ రాజు, తోట శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



పురందేశ్వరి సమక్షంలో బిజెపిలో చేరుతున్న చిట్వేల్ మండల నేతలు

## ఎన్‌టిఆర్ పెన్షన్ పంపిణీ

**రామసముద్రం మార్చి 1 ప్రభాతవార్త**



మండలంలో శనివారం మండలంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ అవ్వా తాతలకు పంపిణీ చేశారు. జిల్లాలోనే మూడవ స్థానంలో పెన్షన్ పంపిణీ చేసామని ఎంపిడిఓ తెలిపారు. ఈ ఈకార్యక్రమంలో ఎంపిడిఓ భానుప్రసాద్, పంచాయతీల సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పురవీధుల్లో విహరించిన శ్రీపుండీశ్వరస్వామి

**రామసముద్రం, మార్చి 1 ప్రభాతవార్త**

మండలంలోని మూగవాడి గ్రామంలో వెలిసిన అతిపురాతన శ్రీ పుండీశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం, శనివారం స్వామివారి ఉత్సవ విగ్రహాలను గ్రామాల్లో బ్యాండ్ వాయిద్యాల నడుమ మూగవాడి, ఎం కొత్తూరు గ్రామాల్లో ఊరేగించారు. ఇంటింటా మహిళలు భక్తి శ్రద్ధలతో స్వామి, అమ్మవారికి కర్పూర హారతులు పట్టి కొబ్బరికాయలు కొట్టి మొక్కలు చెల్లించుకున్నారు. స్వామివారిని ఆలయం చుట్టూ మెరివిన్లు, గ్రామ మెరివిన్లు చేశారు. భక్తులు మొక్కుబడి మెరివిన్లు చేయించేందుకు భక్తులు, ప్రజలు ఎగబడ్డారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సుమారు 170 మెరివిన్లు చేశారు. స్వామివార్లను దర్శనం చేసుకున్న భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## దుర్వాసన వెదజల్లుతున్న మురికి నీరు

**సిద్దవటం, మార్చి 1, ప్రభాతవార్త:**



ఇంటి నుంచి మురికి నీరు బయటికి వదిలితే రోగాలు రావా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రమైన సిద్దవటం బేల్దారి వీధిలోని షేక్ మహబూబ్ బాషా ఇంటి నుంచి బయటికి వదిలే మురికి నీరు దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. ఇంటి నుంచి వదిలే మురికి నీటి వల్ల దోమలు ప్రభలి మలేరియా, డెంగ్ వంటి జ్వరాలు సోకే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇంటి నుంచి మురికి నీరు బయటికి వదలకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి రాజేష్‌ను వివరణ కోరగా మురికి నీటి కోసం ఇంకుడు గుంత కొట్టించుకోవాలని సంబంధిత ఇంటి యజమానికి చెప్పడం జరిగిందని తెలిపారు.

## పలు ఆభివృద్ధి పనులకై వినతి పత్రం



టిటిడి ఈవో వినతి పత్రం ఆందిస్తున్న టిడిపి నాయకులు

**ఒంటిమిట్ట మార్చి1 ప్రబాతవార్త:**

ఒంటిమిట్టలోని పలు ఆభివృద్ధి పనులపై టిటిడి ఈవో శ్యామలరావుకు మండల టిడిపి ఆద్యక్షుడు గజ్జలనరసింహారెడ్డి, మండల ప్రదాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు, మండల టీడిపి సీనియర్‌నాయకుడు ఎస్వీరమణ లు వినతి పత్రం ఆందజేశారు. శనివారం టిటిడి ఈవో శ్యామలరావు ఒంటిమిట్టకు విచ్చేశారు. వచ్చే నెల కోదండరామాస్వామి బ్రహ్మోత్సవలు జరగనున్నాయి. ఇందుకు సంబందించి ఇక్కడ జరుగుతున్న పలు ఆభివృద్ధి పనులను పరిశీలించేందకు ఈవో విచ్చేశారు. ఈసందర్బంగా మండల టిడిపి నాయకులు ఈవో ను కలిసి వినతి పత్రం ఆందజేశారు. ఒంటిమిట్ట చెరువును సుందరీకరించాలని, 108 ఆడుగుల జాంభవంతుని విగ్రహాన్ని ఏర్పటు చేయాలని, చెరువును ట్యాంక్ బండ్‌చేయాలని, వాకింగ్ ట్రాక్, బోటు షకారు చెరువులో చేయాలన్నారు. రామాలయ గర్బగుడినుంచి కల్యాణ మంటపం గర్బగుడి వరకు రహదారి విస్తరణ చేయాలన్నారు. రైల్వేస్టేషన్ దగ్గరి టిటిడి చెందిన 21 సెంట్లను ఒ నాయకుడు ఆక్రమించారని స్థలాన్ని స్వాదీనం చేసుకోవాలని, ఒంటిమ్మిట్ట గ్రామ పంచాయతీని టిటిడి వారు ఆభివృద్ధి చేయాలన్నారు. ఒంటిమిట్ట చెరువుకు సాగునీరు ఆందించే శ్రీరామ ఎత్తి పోతల పధకాన్ని టిటిడిలో విలీనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాద్యాక్షుడు మౌలాలి, కత్తి చంద్రా, కట్టాయానాదయ్య, వెంకటయ్య, రోశయ్య, పత్తి సుబ్బరాయుడు, సుబ్బయ్య తదితరులు పాల్గోన్నారు.

## ప్లేట్లు గ్లాసులు వంట దినుసులు పంపిణీ



**రైల్వే కోడూరు మార్చి 1 ప్రభాతవార్త**

మండలంలోని జ్యోతి కాలనీ వాసులకు అమెరికాలో ఉన్న సునీల్ రాజు అందించిన హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో శెట్టిగుంట జ్యోతి కాలనీ వాసులు 40 కుటుంబాలకు భోజనానికి సంబంధించిన ప్లేట్స్ ,గ్లాస్ లు వంట దినుసులు స్వీట్స్ పంపిణీ చేసినట్లు కార్యనిర్వాకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు పివి రమణ ఎన్ శివరాజు టి సుబ్బారావు స్వర్ణలత డాక్టర్ సౌజన్య సురేష్ డిపియం తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వృద్ధుడు మృతి

**ముద్దనూరు, మార్చి 01, ప్రభాతవార్త:**

స్థానిక బస్టాండ్ ఆవరణలో శనివారం అనారోగ్యంతో వృద్ధుడు మృతి చెందినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి ఎస్సై మైనుద్దీన్ చేరుకొని మృతుని వివరాలు పరిశీలించారు. వీఆర్వో రాజశేఖర్ నాయుడు, మహిళా పోలీస్ ఆకాంక్ష, సమాచారం మేరకు రైల్వే గేట్ సమీపంలో నివాసం ఉంటున్న మృతుని చెల్లెలు అయిన ముత్తుకూరు మరియమ్మ కు సమాచారం ఇవ్వగా తన అన్న గంధం మునయ్య అని పేర్కొన్నారు. మృతుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలిపారు. తిరుపతిలో ఉన్న మృతుని కుమారుడు ప్రవీణ్‌కు ఎస్సై చరవాణి ద్వారా సమాచారం అందించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## ఓపెన్‌హౌస్ నిర్వహించిన పోలీస్‌లు



**సుండుపల్లి, మార్చ్01, ప్రభాతవార్త:**

పోలీస్‌స్టేషన్ నందు అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, మరియు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వెంకటాద్రి ఆదేశాల మేరకు రాయచోటి డి ఎస్పి ఎం ఆర్ కృష్ణమోహన్ మరియు రాయచోటి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ సూచనల మేరకు మార్చి 8 వ తారీకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సుండుపల్లి పోలీస్ స్టేషన్ నందు ఓపెన్ హౌస్ నిర్వహించి స్కూల్ పిల్లలకు మరియు ప్రత్యేకంగా ఆడపిల్లలకు పోలీస్ స్టేషన్లో పోలీసుల యొక్క విధులు, ఉపయోగించే రికార్డులు వారు ఉపయోగించే వస్తువుల గురించి ఓపెన్ హౌస్ ద్వారా తెలియజేయడం జరిగిందని ఎస్ ఐ ముత్యాల. శ్రీనివాసులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధాన్ని ఖచ్చితంగా అమలు చేయాలి



**కమలాపురం మార్చి 01 ప్రభాతవార్త**

పట్టణంనందు శనివారం నుండి ప్లాస్టిక్ నిషేదాన్ని ఖచ్చితంగా అమలు చేస్తున్నాము. పట్టణ ప్రజలు వ్యాపారస్తులు ఖచ్చితంగా ప్లాస్టిక్ నిషేదాన్ని అమలు చేయాలని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్‌ఎస్ రోడ్డు నందు పలు దుకాణాలలో ఆయన తనిఖీ నిర్వహించారు. వ్యాపారస్తులు పట్టణ ప్రజలు ప్లాస్టిక్ కవర్లు, ప్లేట్లు, కప్పులు, తదితరములు వాడకుండా వాటి స్థానంలో జ్యూట్ బ్యాగులు, పేపర్ కవర్లు, పేపర్ గ్లాసులు, పేపర్ కప్పులు వాడవలేనని అట్లు గానిచో చట్టపరమైన చర్యలు తీసుకుపడుతుందని ఆయన తెలియజేశారు.

## మహిళా చట్టాలపై అవగాహనా కార్యక్రమం



**ముద్దనూరు, మార్చి 1, ప్రభాతవార్త:**

మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో కడప జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక పోలీసు స్టేషన్ లో శనివారం నాడు బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు సి ఐ దస్తగిరి ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. మహిళా చట్టాలు, ఫోక్సో ఆక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్‌టచ్ బాడ్‌టచ్, సామాజిక మాధ్యమాలు మరియు సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించిన మహిళా కానిస్టేబుల్ ల ద్వారా తెలియజెప్పారు. విద్యార్థినులకు పోలీస్‌స్టేషన్‌లో పోలీసుల యొక్క విధులు, ఉపయోగించే రికార్డులు వారు వినియోగించే వస్తువుల గురించి ఓపెన్ హౌస్ ద్వారా వివరించారు. మహిళలు, చిన్నారులు ఎలాంటి ప్రమాదంలో చిక్కుకున్నా వెంటనే సహాయం అందించేలా హెల్ప్‌లైన్ నంబర్లు వారికి తెలియజేసి, అత్యవసర సమయాల్లో కాల్ చేసి పోలీసులు సహాయం పొందాలన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

**సిద్ధవటం, మార్చి 1, ప్రభాతవార్త:**



మండలంలోని కడప-చెన్నై జాతీయ రహదారి జేఎంజే కాలేజీలో మార్చి నెల 1వ తేదీ నుంచి 15 వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు జరుగుతున్నాయని ప్రిన్సిపల్ శిరోస్ రాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె శనివారం మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు తెలుగు పరీక్ష నిర్వహించామని విద్యార్థినీ విద్యార్థులు 474 మందికి గాను 463 మంది హాజరయ్యారు. 11 మంది గైర్హాజరయ్యారని ఆమె తెలిపారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా ఇన్‌ఛార్జి ఎస్సై బి.శివప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రి పరిరక్షణ కోసం ఉద్యమం

**మదనపల్లి క్రైమ్ మార్చి 1 ప్రభాతవార్త.**



ప్రభుత్వ ఆసుపత్రి పరిరక్షణ కోసం ప్రజా ఉద్యమం చేపడతామని సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆసుపత్రిని ప్రైవేట్ పరం కాకుండా శాసన సభ్యులు షాజహాన్ బాషా ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. మెడికల్ కాలేజీ ని ప్రైవేట్ భాగస్వామ్యంతో నిర్వహించాలనే కూటమి ప్రభుత్వ చర్యలు అర్థరహితం అన్నారు. పేద వాడికి వైద్య సేవలు దూరం చెయ్యాలని, వైద్యాన్ని కూడా వ్యాపారంగా మార్చడం కోసమే పిపిపి మోడల్ ప్రతిపదిస్తున్నారని అన్నారు. మదనపల్లి ఆసుపత్రిని కాపాడటం కోసం సిపిఎం సామూహిక దీక్షలు చేసిందని అన్ని ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చాయని గుర్తు చేశారు. మరోసారి ఉద్యమం చేపడతామని, ఇందుకు సంబంధించిన కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హరి శర్మ, నాగరాజు, నరసింహ, జయబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ మీడియట్ పరీక్షలు ప్రారంభం

**రామసముద్రం మార్చి1 ప్రభాతవార్త**



మండలంకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతగా జరుగుతున్నాయి, పరీక్షల్లో భాగంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రానికి విద్యార్థులు గంట ముందుగానే చేరుకున్నారు. మొత్తం 207 మంది విద్యార్థులుగాను 7 మంది విద్యార్థులు గైర్హా జరయ్యారని అధికారులు తెలిపారు. శనివారం వారం ఎస్సై. జి రవికుమార్ తన సిబ్బంది తో కలిసి వెళ్లి పరీక్షా కేంద్రలవద్ద ఎటువంటి సమస్య ఆస్కారం లేకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు, పరీక్షా కేంద్రం వద్ద 144సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్సై జి. రవికుమార్ తెలిపారు.

## కలికిరి ఆర్ఐగా యతిసా

**కలికిరి, మార్చి 1, ప్రభాతవార్త:**

కలికిరి మండలం రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా మదనలపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న యతిసాను నియమిస్తూ జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో యతిసా తన నియామక పత్రాలను తహసీల్దార్ మహేశ్వరీ భాయ్‌కి అందజేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్ఐ యతిసా మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆర్ఐ పేర్కొన్నారు.

## నేడు సాంస్కృతిక కార్యక్రమాలు

**పులివెందుల, మార్చి 01, ప్రభాతవార్త :**

శిల్పారామంలో ఆదివారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పరిపాలనాధికారి సుధాకర్ తెలిపారు. పులివెందులకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీపతి చిన్న బాలుడు సహకారంతో శ్రీ రాజా కళా నిలయం చిన్నారులచే జానపద, వెస్టర్న్ మొదలగు నృత్య ప్రదర్శనలు ప్రదర్శించబడునని చెప్పారు. కావున పులివెందుల పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## స్మశానవాటిక విషయమై విన్నపం

**పీలేరు మార్చి 01 ప్రభాతవార్త:**



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

అన్నమయ్య జిల్లా పీలేరు మండలం అగ్రహారం పంచాయతీ కమ్మమిట్టపల్లి దళితవాడ స్మశాన వాటిక విషయంగా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సూపరిడెంట్ రాజేశ్వరి ఏబిఎంఎజెఎసి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుర్రం నారాయణ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రెవెన్యూ సదస్సులో తాసిల్దార్‌కి అఖిలభారత మాల సంఘాల ఆధ్వర్యంలో పీలేరు మండలం నాయకులు వి.శివనందన్ తహసీల్దార్‌కి స్మశాన వాటిక విషయముపై గతంలో అర్జీవడం జరిగింది. కానీ తహసీల్దార్ స్మశాన వాటిక విషయంపై ఎంపీడీవోకి సిఫార్సు చేయడం జరిగింది కానీ ఎంపీడీవో ఇంతవరకు స్మశాన వాటిక విషయమై ఎటువంటి చర్య చూపలేదు. కావున వెంటనే కమ్మమిట్టపల్లి స్మశాన వాటిక మంజూరు చేయాలని ఎంపీడీవో అందుబాటులో లేని కారణంగా సూపరిడెంట్ రాజేశ్వరికి గతంలో తహసీల్దార్ స్మశాన వాటిక సిఫార్సు చేసిన లెటర్‌ను అందజేశారు. కావున స్మశాన వాటిక విషయంపై తగు చర్యలు తీసుకోవాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత మాల సంఘాల జేఏసీ చిత్తూరు అన్నమయ్య జిల్లాల అధ్యక్షులు గుర్రం నారాయణ, ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ, ఏబీఎమ్ఎస్ జేఏసీ జిల్లా నాయకులు మద్దెల రమేష్, ఏబీఎమ్ఎస్ మండల కమిటీ సభ్యులు మల్లేపల్లి రామచంద్రయ్య, గోపి, వినోద్, మురగ, రాజకుమార్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

**పీలేరు మార్చి 01 ప్రభాతవార్త :**



ప్రశాంతంగా పరీక్షలు రాస్తున్న దృశ్యం

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు జరిగినట్లు డిపార్ట్మెంట్ చీఫ్ వెంకటరెడ్డి రెడ్డప్ప కరుణలు తెలిపారు శనివారం పట్టణంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు జరిగాయి మొత్తం వేయని 1161 మందికి గాను 62 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిస్తా అన్నారు.

## విద్యార్థినిలకు సీఐ అవగాహన సదస్సు



**యర్రగుంట్ల మార్చి 1 ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని యర్రగుంట పోలీస్ స్టేషన్ నందు శనివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ బాబు జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల విద్యార్థినిలకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ నరేష్ బాబు విద్యార్థినులకు స్టేషన్ నందు పనిచేయు విధానమును, స్టేషన్ నందు నిర్వహించే రికార్డ్స్, మహిళల హెల్ప్ డెస్క్ ప్రాముఖ్యతను, అత్యవసర పరిస్థితుల్లో మొబైల్ నెంబర్స్, ఆయుధాల గురించి, మహిళా చట్టాలు మొదలైన వాటిపై అవగాహన కల్పించారు.

## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో



**పెండ్లిమర్రి, మార్చి 1, ప్రభాతవార్త:**

మండలంలోని రంపతాడు, మాచనూరు, తుమ్మలూరు, కొండూరు, నంది మండలం గ్రామ పంచాయతీల్లో శనివారం పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్లకు వచ్చే సమయంలో ఎవరైనా లేకపోతే మళ్లీ ఇవ్వడం జరుగుతుందని కంగారు పడాల్సిన అవసరం లేదన్నారు. పి4 సర్వేని కూడా పరిశీలించారు. పింఛనుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరు కూడా ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని పింఛన్లు ఇంటి వద్దకే వచ్చి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గంగులయ్య పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని సమావేశంలో వినతి



**సిద్దవటం, మార్చి 1, ప్రభాతవార్త:**

పలు సమస్యలను పరిష్కరించాలని మండల సమావేశంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు విన్నవించారు. సిద్దవటం మండల ప్రజా పరిషత్ సభాభవనంలో శనివారం మండల అధ్యక్షురాలు జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సిద్దవటం గ్రామ శివారులో ఉన్న రైతు సేవా కేంద్రానికి విద్యుత్తు సదుపాయం లేదని రైతులు ఎవరూ కూడా రావడం లేదని సమస్య పరిష్కరించాలని మండల వ్యవసాయ శాఖాధికారి రమేష్‌రెడ్డి సభ దృష్టికి తెచ్చారు. మండలంలో ఉన్న 18 గ్రామ పంచాయతీలలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈని ఆదేశించారు. గ్రామ పంచాయతీలకు 36 మినీ గోకులాలు పంచాయతీకి రెండు చొప్పున మంజూరయ్యాయని ఓసీకి 1, ఎస్సీ 1 చొప్పున మంజూరయ్యాయన్నారు. ఆసక్తి గల వారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పెద్దపల్లి ఎంపీటీసీ రమాదేవి మాట్లాడుతూ భాకరాపేట అంగన్‌వాడీ కేంద్రం నిరుపయోగంగా ఉందని చర్యలు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. సమావేశానికి నలుగురు ఎంపీటీసీలు, జంగాలపల్లి, పెద్దపల్లి, పొన్నోలు, టక్కోలు ఎంపీటీసీలు హాజరు కాగా ఉప్పరపల్లి, మాచుపల్లి, బొగ్గిడివారిపల్లి, మాధవరం-1, 2 వార్డులు, వంతాటిపల్లి, సిద్దవటం గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు, మండల కోఆప్షన్ సభ్యులు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇన్‌ఛార్జి ఎస్ఐ బి.శివప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# 7లక్షల వ్యయంతో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం

: ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ : రామనబోయిన మురళి సేవలు అభినందనీయం



చలి వేంద్రాన్ని ప్రారంబిస్తున్న మాజీ ఎమ్మెల్యే



మాజీ ఎమ్మెల్యేతో సమావేశమైన పలువురు నాయకులు

**బద్వేలు అర్బన్, మార్చి 1 , ప్రభాతవార్త:**

బద్వేలు పట్టణంలోని నెల్లూరు రోడ్డులో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఈవో రామలింగారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు రమేష్‌శర్మల ఆధ్వర్యంలో రామనబోయిన పుల్లయ్య సతీమణి, కృష్ణమ్మ, కుమారుడు మురళి యాదవ్, సతీమణి సునీత కుటుంబ సభ్యుల సహకారంతో సుమారు రూ.7 లక్షల వ్యయంతో నిర్మించిన ఆర్ఓ ప్లాంట్ మరియు మంచినీటి చలివేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, పట్టణ అధ్యక్షులు గుర్రంపాటి వెంగలరెడ్డి, మున్సిపాలిటి నాయకులు మిత్తికాయల రమణ, సీనియర్ న్యాయవాది పీవీఎస్.ప్రసాద్, కమిషనర్ వాకమళ్ల నరసింహారెడ్డితోపాటు పలువురు నాయకుల చేతుల మీదుగా ప్రారంభించారు. చలివేంద్రం ప్రారంభోత్సవానికి విచ్చేసిన పలువురు నాయకులతోపాటు ట్రస్ట్‌బోర్డు చైర్మన్ వెంకటరామిరెడ్డి వేద పండితుల మంత్రోచ్ఛారణలతో పూర్ణకుంభంతో స్వాగతం పలకారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. వారికి శాలువా, పూలబొకేతో రామనబోయిన మురళి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ త్రిబుల్‌ఆర్ గ్రూప్ ఎండీ రామనబోయిన మురళియాదవ్ దుబాయ్‌లో ఉంటూ తాను చేస్తున్న వ్యాపారంలో వచ్చిన సంపాదనలో తన కుటుంబానికి కొంత ఉపయోగించుకుంటూ మరికొంత శ్రీవారి సేవకు ఉపయోగించుకుంటూ భగవంతునికి భక్తునిగా తన భక్తిని చాటుకుంటూ గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి నెలలో శ్రవణా నక్షత్రం పురస్కరించుకుని శ్రీవారి ఆలయంలో జరిగే స్వామివారి కళ్యాణ మహోత్సవం అవసరమైన పట్టు వస్త్రాలు మరియు భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఇప్పటికీ 4 సంవత్సరాల పాటు స్వామివారి సేవ చేసుకుంటున్న మురళి సేవలు మరువలేనివన్నారు. ముఖ్యంగా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని, ఆలయానికి వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ చల్లని నీరు తాగి సేదతీర్చుకునేలా సుమారు 8 లక్షల వ్యయంతో ఆర్ఓ ప్లాంటు మరియు మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కలియుగ వైకుంఠ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు మురళి కుటుంబంపై ఉండాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఈవోరామలింగారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు రమేష్‌శర్మలు మాట్లాడుతూ గత 4 సంవత్సరాలు రామనబోయిన మురళి యాదవ్, శ్రీవారి ఆలయంలో జరిగే కళ్యాణ మహోత్సవం, భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తూ తన మానవత్వాన్ని చాటుకోవడం శుభపరిణామని మురళి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మురళి సేవలను వారు కొనియాడారు. అనంతరం మున్సిపల్ పట్టణ అధ్యక్షులు గుర్రంపాటి వెంగళరెడ్డి, మిత్తికాయల రమణ, న్యాయవాది ప్రసాద్‌లు మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకుని రామనబోయిన మురళి యాదవ్, పాదచారులు, స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల దాహార్తితీర్చుటకు ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్‌బోర్డు సభ్యులుజొన్నలగడ్డ శ్రీధర్, నారాయణరెడ్డి, కేశవరెడ్డి, జయరామిరెడ్డి, ఆలయ సిబ్బంది రాజు, సాంబయ్య, కొండయ్య, రితేష్‌రెడ్డి పర్సనల్ పీఏ బిజివేముల రాజశేఖర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, కొండారెడ్డి,మనోజ్, నాయుడు, మహమ్మద్, నరసింహ, యాదాళ్ల క్రిష్ణమూర్తి, సింగరయ్య, బెనర్జీ తో పాటు పలువురు టీడీపీ నాయకులు, శ్రీవారి భక్తులు, రామనబోయిన మురళి కుటుంబ సభ్యులు పలువురు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యేకు మంచినీరు అందిస్తున్న మురళి

## తిప్పలూరులో స్వామిత్వ కార్యక్రమం



**యర్రగుంట్ల మార్చి 1 ప్రభాతవార్త**

మండల పరిదిలోని తిప్పలూరు గ్రామాన్ని పంచాయతీ జిల్లా అధికారి రాజ్యలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. శనివారం తిప్పలూరు గ్రామంలో స్వామిత్వ కార్యక్రమం అమలులో భాగంగా మండల పరిషత్ అధికారులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపిఓ రాజ్యలక్ష్మి గ్రామాన్ని తనిఖీ చేసి కార్యక్రమం స్వామి కార్యక్రమం అమలుపై అధికారులకు తగు సూచనలు సలహాలు అందించారు. గ్రామ ప్రజలు అపోహాలు వీడి ఈ స్వామిత్వ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యి విజయవంతం చేయాలని ఆమె కోరారు. అనంతరం మండల, గ్రామ పంచాయతీ అధికారులకు తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి రహంతులయ్య, పంచాయతీ కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, విలేజ్ సర్వేర్ నరసింహ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 3, 4వ తేదీల్లో శ్రీ పోలేరమ్మ తిరునాల

- ఉత్సవమూర్తి, త్రిసూలం బహూకరణ



**గాలివీడు, మార్చి 1(ప్రభాతవార్త):**

మండల కేంద్రంలోని శెట్టివారిపల్లెలో వెలసిన శ్రీ పోలేరమ్మ తిరునాల ఈ నెల 3, 4వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3వ తేదీ సోమవారం సద్దలకూడు నైవేద్యంతో అమ్మవారి జాతరకు అంకురార్పణ చేస్తారు. అదే రోజు రాత్రి చెక్కభజనలు, విద్యుత్‌కాంతులతో అలంకరించిన చాందినీబండ్లను గ్రామోత్సవం నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించడం ఆనవాయితీగా వస్తోంది. 4వ తేదీ మంగళవారం ఉదయం మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పిస్తారు. సాయంకాలం అసాదుని కథతో జాతర ముగుస్తుందన్నారు.

**ఉత్సవమూర్తి, త్రిసూలం బహూకరణ:** అమ్మవారి జాతర సందర్భంగా గ్రామస్తులు వగ్గం మల్లిఖార్జున, అంజనమ్మ దంపతులు మకరతోరణంతో కూడిన రెండు అడుగుల అమ్మవారి ఉత్సవమూర్తిని చెన్నూరు రమణమ్మ కుటుంబ సభ్యులు త్రిసూలాన్ని శనివారం డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

### ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్

## కడప జిల్లా కమిటీ ఏర్పాటు

**బద్వేలు, మార్చి 01 ప్రభాతవార్త:**



ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ కడప జిల్లా కమిటీని నేషనల్ చైర్మన్. సాయి రమేష్, సౌత్ జోన్ చైర్మన్ Dr.దాడే. సత్యనారాయణ, AP స్టేట్ చైర్మన్ శ్రీనివాస యాదవ్ ఎన్నుకొన్నారు. అందులో the NCRC కడప డిస్ట్రిక్ట్ చైర్మన్ (admn)గా చైతన్యరెడ్డి, వైస్‌చైర్మన్‌గా ఉన్నవ. ఉమామహేశ్వరావుని. కోట.సుబ్బారావుని, సుబ్బారెడ్డిని. డిప్యూటీ చైర్మన్‌గా, నౌషాద్ బాషాని. సెక్రటరీ (మీడియా)గా రాధాకృష్ణని, సెక్రటరీగా వెంకటచలపతిని, కోఆర్డినేటర్‌గా సుబ్బారాయుడు ని, ఎన్నుకోవడం జరిగింది. శనివారం మధ్యాహ్నం 4 గంటలకు కడప టౌన్ THE NCRC ఆఫీస్ నందు నేషనల్ చైర్మన్ Dr. సాయి రమేష్,సౌత్ జోన్ చైర్మన్ దాడే.సత్యనారాయణ అజ్ఞానుసారం రాష్ట్ర కోఆర్డినేటర్ మద్దెల. సురేష్ బాబు, అందరికి అప్పోయింట్మెంట్ లెటర్స్, మెంబర్షిప్ సర్టిఫికెట్, ఐడెంటిటీ కార్డ్స్ అందజేసి వారందరికీ అభినందనలు తెలయజేశారు. తదనంతరం మద్దెల. సురేష్ బాబు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికకాబడిన మన ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జిల్లా కమిటీ సభ్యులందరికి శుభాభినందనలు.మన నేషనల్ ఫౌండర్ చైర్మన్ సాయి రమేష్ ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులు కాపాడుటలో మనయొక్క సంస్థ ప్రభుత్వంచే మరియు ప్రజలచే గొప్పగా గుర్తించబడి నేడు 5 వ స్థానం చేరబడినది ఇలాగే మన సభ్యులందరు, ప్రజలతో మమేకమై, చిత్తశుద్ధితో పనిచేసి, వినియోగదారులలో చైతన్యము, వారి సంరక్షణ, సంక్షేమం సేవాలోపాలు, వినియోగదారుల విద్య తదితర అంశాలపై వినియోగదారులకు అవగాహన కల్పిస్తూ, ఎక్కడ నష్టపోకుండా సరైన దారిని ఎంచుకొనేలా ప్రేరణ తెచ్చి మన వ్యవస్థను మొదటి స్థానంలో నిలపాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీని, ఎన్నుకొన్నటువంటి నేషనల్ చైర్మన్ సాయి రమేష్‌కి,సౌత్ చైర్మన్.దాడే. సత్యనారాయణకి, స్టేట్‌చైర్మన్ శ్రీనివాసయాదవ్‌కి ధన్యవాదములు తెలుపుకొంటున్నానన్నారు.

## నవదోయ 2.0 అవగాహనన కార్యక్రమం



**కలికిరి, మార్చి 1, ప్రభాతవార్త:**

మండలంలోని పత్తేగడ పంచాయతీ పాలెం గ్రామంలో శనివారం వాల్మీకిపురం సీఐ లత ఆధ్వర్యంలో జరిగిన నవోదయ 2.0 అవగాహన కార్యక్రమం విజయవంతం అయ్యింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొబిషన్ సూపరింటెండెంట్ మధుసూదన్‌రావు, కలికిరి మండల తహసీల్దార్ మహేశ్వరీ భాయ్, జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సూపరింటెండెంట్ మధుసూదన్‌రావు మాట్లాడుతూ నాటుసారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ధ్యేయమన్నారు. అందుకే సీఎం నారా చంద్రబాబునాయుడు నవోదయ 2.0 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. నాటు సారా వలన డ్రగ్స్ వాడకం వలన కలిగే అనర్థాల గురించి ప్రజలకు వివరించారు. కలికిరి మండలం తహసీల్దార్ మహేశ్వరీభాయ్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు నాటు సారా భారిన పడకూడదన్నారు. నాటు సారా వలన అదే విధంగా డ్రగ్స్ వాడ కం వలన ప్రజలు యువత జీవితాలు నాశనం అవుతున్నాయన్నారు. వాల్మీకిపురం ఎక్సైజ్ సీఐ లత మాట్లాడుతూ వాల్మీకిపురం పరిధిలోని మండల, గ్రామాల్లో జరిగే 2.0 కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి నాటు సారా రహిత సమాజంగా తీర్చిదిద్దేలా తమ సిబ్బంది ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కృషి చేస్తామన్నారు. నవోదయ 2.0 కార్యక్రమానికి గ్రామస్థులు, మండల స్థాయి అధికారులు హాజరు కావడంతో విజయవంతమైంది. గ్రామస్థులతో నాటు సారా రహిత గ్రామాలకు సహకరిస్తామని గ్రామస్థులతో అధికారులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలికిరి ఈవోఆర్డీ మహ్మద్ రియాజుద్దీన్, పత్తేగడ వీఆర్వో రెడ్డిరాణి, గ్రామ పెద్దలు మునిరెడ్డి, మల్లీశ్వరనాయుడు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నిమ్మనపల్లెలో మహిళా దినోత్సవం

**నిమ్మనపల్లె, మార్చి 1 ప్రభాతవార్త :**

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలల్లోని విద్యార్థులకు ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించి బాల్యవివాహాలు గుడ్‌టచ్, రోడ్డుభద్రత, సైబర్‌నేరాల వంటి వాటిపై అవగాహన సదస్సు నిర్వహించారు.

## ఘనంగా గంగమ్మ తిరుణాల



**పులివెందుల రూరల్, మార్చి 01, ప్రభాతవార్త :**

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం గ్రామ శివార్లలో వెలసిన గంగమ్మ తిరుణాల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ ఆదేశాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు సీఐ ఎన్.వి.రమణ, పోలీసు సిబ్బంది బందోబస్తును పర్యవేక్షించారు. తిరుణాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఎద్దుల పోటీలను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అక్కడికి చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు భారీగా రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రతా చర్యలు చేపట్టారు అడ్డదిడ్డంగా ఉన్న ట్రాఫిక్‌ను పోలీసులు క్లియర్ చేస్తూ ప్రజలకు సూచనలు జారీ చేశారు.

## కన్నెకాపరమేశ్వరి ఆత్మార్పణ ఉత్సవాలు



ఆర్యవైశ్యులతో మాట్లాడుతున్న దృశ్యం

**పీలేరు మార్చి 01 ప్రభాతవార్త:**

కన్నెకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణం ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దండి రాకేశ్ అన్నారు. శనివారం ఆయన పీలేరు పట్టణంలోని కనెకాపరమేశ్వరి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెనుగొండ కన్నెకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని సంప్రదాయ దుస్తులతో వచ్చి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారని ఆయన గుర్తు చేశారు. తితిదే తరహాలో ఇక భవిషత్తులో ఇదే సంప్రదాయాన్ని కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటామని సీఎం చెప్పారని ఆయన అన్నారు. ఇది జరిగితే యావత్ ఆర్యవైశ్యులకు గుర్తింపు ఇచ్చినట్లువుంతుందని ఆయన చెప్పారు ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా రాయితీ రుణాలు మంజూరుకు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ బద్రీనాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**కలకడ మార్చి 01 ప్రభాతవార్త :**



తనిఖీ నిర్వహిస్తున్న ఎస్సై రామాంజనేయులు

ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో మండలంలో మొదలయ్యాయి. మొదటి రోజు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తెలుగు, సంస్కృతం, ఉర్దూ, హిందీ, జి ఎఫ్ బి పరీక్షలను నిర్వహించినట్లు చీఫ్ సూపర్నెంట్ పుష్ప కుమారి తెలిపారు.ఈ పరీక్షలకు 412 మంది హాజరు కావలసి ఉండగా 15 గురు గైరు హాజరై 387 మంది పరీక్షలు రాసినట్లు చీఫ్ సూపర్నెంట్ తెలిపారు.పరీక్ష కేంద్రాన్ని ఎస్సై రామాంజనేయులు తన సిబ్బందితో పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫీసర్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నట్లు తెలిపారు.

## కృత్రిమ పరికరాలు కోసం ధరఖాస్తులు

వెలుగుస్కూల్ సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి

**మదనపల్లె, మార్చి 1 ప్రభాతవార్త :**

కృత్రిమ పరికరాలు కావాల్సిన వారు తమ పేర్లను రిజిష్టర్ చేసుకోవాలని వెలుగుస్కూల్ సెక్రటరీ ఎం.ఉదయ్‌మోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి క్రిష్ణకిశోర్ ఆధ్వర్యంలో చెన్నైఫ్రీడం ట్రస్టు వారి సహకారంతో కృత్రిమ కాలు, కొలతల కొరకు ఈనెల 4, 5వ తేదీల్లో జిల్లా కలెక్టర్‌కార్యాలయంలో కొలతలు తీసుకొని 10రోజుల తరువాత రూ.51వేలు విలువ చేసే ఆధునిక వైట్‌లెస్ కృత్రిమ కాలు ఉచితంగా అమర్చబడుతుందన్నారు. ఆధార్‌కార్డు, సదరన్ సర్టిఫికెట్, రేషన్‌కార్డు, రెండు ఫోటోలతో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమం



**కలికిరి, మార్చి 1, ప్రభాతవార్త:**

ఐసీడీఎస్ ప్రాజెక్టు వాల్మీకిపురం పరిధిలోని కలికిరి మండలంలో బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం నుంచి 8వ తేదీ వరకు ప్రతి రోజు ఒక్కో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుంధతి తెలిపారు. కలికిరి బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన ఆడపిల్లలతో సైకిల్ ర్యాలీ చేయించడం జరిగింది. ఆడ పిల్ల చదువు దేశానికి వెలుగు, ఆడపిల్లలపై లైంగిక వేధింపులు నశించాలి, ఆడపిల్లల ఆరోగ్యం రేపటి పిల్లల ఆరోగ్యం, బాల్య వివాహాలు అరికట్టాలి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి అమ్మాజీ, ప్రసన్న, సెక్టార్‌లోని అంగన్‌వాడీ కార్యకర్తలు, స్కూలు హెచ్‌ఎం, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బండలాగు పోటీలను ప్రారంభించిన



**లక్కిరెడ్డిపల్లి : మార్చి 01 ప్రభాత వార్త**

మండలంలోని అనంతపురం గంగమ్మ జాతరలో ఏర్పాటుచేసిన బండలాగ పోటీలను శనివారం టిడిపి నాయకులు లక్ష్మీప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగమ్మ జాతరలో బండలాగ పోటీలు కాణాల గంగిరెడ్డి, వరదా రెడ్డి ల ఆధ్వర్యంలో ప్రతీ ఏటా ఈ బండలాగుడు పోటీలను నిర్వహిస్తారు. ఈ సాంప్రదాయాన్ని ప్రతి ఒక్కరు కొనసాగించాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఎద్దుల తో బండలాగు పోటీలను ఉత్సాహంగా ప్రారంభించారు .మొదటి బహుమతి రూ.1 లక్ష రెండో బహుమతి రూ.80000 మూడో బహుమతి రూ. 60000 నాలుగో బహుమతి రూ. 40,000 గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేయనున్నారు .ఈ బండలాగు పోటీలకు వందలాది మంది ప్రజలు తిలకించేందుకు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మదన్మోహన్, రామాపురం మండలం తెదేపా నాయకులు చంద్రమోళి, ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామికి అభిషేకం

**గోపవరం, మార్చి 1, ప్రభాతవార్త**



మండలంలోని వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు ఫాల్గున మాసం ఆరంభంతో మొదటి శనివారం సందర్భంగా స్వామి వారికి వేకువ జాము నుంచి కుంభమేళ త్రివేణి సంగం (యమున,గంగా, సరస్వతి) నదుల కలయిక గల నదీ ప్రవాహ జలంతో స్వామి వారికి అభిషేకం,సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు. తదుపరి స్వామి,అమ్మ వారికి పలు రకాల పూల మాలలతో ప్రత్యేక అలంకారము లో అభిషేకం నిర్వహించడం జరిగింది. తదుపరి వచ్చిన భక్తులకు సంప్రోక్షణ చేసినటువంటి త్రివేణి సంగం జలమును ప్రతి ఒక్కరికి అందించడం జరిగినది. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ కుంభమేళ నుంచి వచ్చిన నది జలమును సంప్రోకన చేసిన తర్వాత మాకు అందించడం ఆనందదాయకమన్నారు. మేము అంత దూరం వెళ్లలేకపోయినా మాకు స్వామి వారు జలమును అందించడం వలన మాకు ఎంతో సంతోషంగా అందరి తెలిపారు. బయనపల్లె గ్రామానికి చెందిన మేకపాటి.హరికృష్ణ రెడ్డి ధర్మపత్ని శిల్పలు స్వామివారి అన్న ప్రసాద కైంకర్యం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు ఉన్నారు



## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



**సుండుపల్లె, మార్చ్ 01, ప్రభాతవార్త:**

మండలం నందు పర్యటిస్తూ ప్రభుత్వ అధికారులు పార్టీ ముఖ్య నేతలతో కలిసి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెలా ఒకటో తేదీ పండుగ వాతావరణంలో లబ్ధిదారుల ఇంటి వద్దనే పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని,రాష్ట్రవ్యాప్తంగా 60 లక్షల మందికి పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. చంద్రన్న సారథ్యంలో బడ్జెట్లో కూడా పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కల్లే రెడ్డప్ప,మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు,మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు,టిడిపి సీనియర్ నాయకులు శివరాం నాయుడు, రాయవరం సర్పంచ్ షరీఫ్, గ్రామ అధ్యక్షులు సుబ్బరామ, పార్లమెంట్ అధికార ప్రతినిధి కిరణ్, జనసేన మహిళా నాయకురాలు రెడ్డి రాణి, సుండుపల్లె బిజెపి నాయకులు వెంకటరామరాజు,రమణ గౌడ్ పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి

**కురబలకోట, మార్చి 1 ప్రభాతవార్త :**



ప్రసంగిస్తున్న ముఖ్య అతిది

పోటీ ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రపంచంలో విద్యార్థులు విద్యావేత్తలను అధిగమించి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను అన్వేషించాలని ముఖ్య అతిథి ప్రకాష్ అన్నారు. శనివారం మిట్స్ ఇంజనీరింగ్‌కళాశాలలో మిట్స్ ఐ ఎస్‌టిఈ స్టూడెంట్స్ చాప్టర్ ఆధ్వర్యంలో మాస్టరిన్ క్లౌడ్ అండ్ దేవోప్స్ టూల్స్ అనే అంశంపై రెండు రోజులు పాటు హ్యాండ్స్ ఆన్ వర్క్‌షాపును నిర్వహించారు. చెన్నైకు చెందిన కెఎల్ఏ టెంకార్ సాఫ్ట్‌వేర్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ కంపెనీకి చెందిన ప్రతినిధి ప్రకాష్ మాట్లాడుతూ కంపెనీలు సాఫ్టువేర్, సేవలను వేగంగా మరింత సమర్థవంతంగా తక్కువలోపాలతో అందిచడానికి ఒత్తిడికి గురవుతున్నాయన్నారు. డవలప్‌మెంటు ఆపరేషన్‌కు ఉద్దేశించిన దేవ్ ఆప్స్ విధానం ఈ డిమాండ్లను తీర్చడానికి పరిష్కారంగా ఉద్భవించిందన్నారు. పలు కంపెనీలు టెక్ చిన్న స్టార్టరప్‌ల వరకు పోటీతత్వాన్ని పొందేందుకు దైవర్సనుస్వీకరిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, విభాగాదిపతి డాక్టర్ చొప్పనాదం, కోఆర్డినేటర్ కె.మహమ్మద్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్దే ప్రధాన లక్ష్యం

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

**మదనపల్లె, మార్చి 1 ప్రభాతవార్త :**

పట్టణాభివృద్దే ప్రధాన లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం మున్సిపల్ పరిధిలోని సిద్ధమ్మలేవుట్, పిఅండ్‌టి కాలనీ, సొసైటికాలనీ, ప్రశాంతనగర్, రెడ్డప్పనాయుడుకాలనీల్లో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, మున్సిపల్ కమీషనర్ ప్రమీళల ఆధ్వర్యంలో రూ.1.66కోట్లతో సిసిరోడ్లు, డ్రైనేజ్ పనుల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ఐదేళ్ళ పాలనలనో పట్టణం ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల వ్యవధిలోనే రూ.4కోట్లుతో వివిధ అభివృద్ది పనులు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సహకారంతో నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ లబ్దిదారుల ఇండ్లవద్దకే వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రేణుక, మాజీ కౌన్సిలర్లు రెడ్డమ్మ, పులి మహాలక్ష్మి, బాబునాయుడు, టిడిపి నాయకులు నవీన్‌చౌదరి, భాస్కర్, ఆర్‌కె.రామక్రిష్ణ, నాగయ్య, రంగస్వామినాయుడు, సహదేవనాయుడు, జాన్‌బాబు, జీవి.నాయుడు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే